# ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


డిసెంబర్ 1 నుండి ప్రజా పాలన
## విజయోత్సవాలు



03


తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | శనివారం | 30.11.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అమూల్యం


# అత్యంత నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు

తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యత

- ఇందిరమ్మ యాప్‌లో లోపాలు లేకుండా చూడాలి
- ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకోవచ్చు
- ఆసక్తి చూపిన వారికి అవకాశం కల్పించాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, లబ్ధిదారుల ఎంపికపై సమీక్ష



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**
ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు ఫస్ట్ ప్రియారిటీ ఇవ్వాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యత క్రమాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక

మిగతా 2లో..



## మళ్లొక్క సారి పోరుబాట..

### తెలంగాణకు కరీంనగర్ పునర్జన్మనిచ్చింది

- మీరు ఉద్యమ స్ఫూర్తి చూపకుంటే ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదు
- ఇక్కడి నుంచే సింహగర్జనతో కేసీఆర్ ఉద్యమబాట పట్టారు
- చావు నోట్లో తల పెట్టి తెలంగాణ సాధించారు
- ఈ గడ్డ బీఆర్ఎస్‌కు జన్మనిచ్చింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అల్గునూర్‌లో దీక్షా దివస్ సభ

02



## ఫుడ్ పాయిజన్ వెనుక ఆర్ఎస్‌పీ హస్తం

- ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని ప్రయత్నం చేస్తున్నారు
- విద్యార్థిని మరణాన్ని రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలనుకుంటున్నారు
- మా ప్రభుత్వంలో ఇది మొదటి ఇన్సిడెంట్.. చాలా బాధగా ఉంది
- బాధ్యులైన అధికారులను కూడా సస్పెండ్ చేశాం
- మంత్రి కొండా సురేఖ

02

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త మలుపు

- రాజకీయంగా నన్ను వేధిస్తున్నారు
- ఇప్పటికే అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాను
- నన్ను రాజకీయ శరణార్థిగా గుర్తించాలి
- అమెరికా ప్రభుత్వానికి ప్రభాకర్‌రావు పిటిషన్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**
ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కొత్త మలుపు తిరిగింది. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు తెలంగాణ ప్రభుత్వానికి షాకిచ్చారు. ప్రస్తుతం ప్రభాకర్‌రావు అమెరికాలో ఉన్న విషయం తెలిసిందే. తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని అమెరికా ప్రభుత్వానికి ప్రభాకర్ రావు తాజాగా పిటిషన్ పెట్టుకున్నారు. ఫోన్

మిగతా 2లో..





02

## కాంట్రవర్సీ వర్సిలపై కాదు.. పరిపాలనపై దృష్టి పెట్టండి

- ప్రజలను ఎంటర్‌టైన్ చేయడం ముఖ్యమంత్రి పని కాదు
- అధికారంలోకి వచ్చి ఏడాదవుతోంది ప్రజలకు ఏం చేశారు?
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

## ఘోర విషాదం

- 200 మంది ప్రయాణికులతో వెళ్తున్న పడవ బోల్తా
- 100 మంది మృతి.. మృతుల్లో ఎక్కువగా మహిళలు
- లైఫ్ జాకెట్లు, సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ప్రమాదం
- నైజీరియాలోని కోగి రాష్ట్రంలో ఘటన



02




02

## 'పట్నం'కు హైకోర్టులో ఊరట

- నరేందర్‌రెడ్డి న్యాయవాది వాదనలతో ఏకీభవించిన హైకోర్టు
- మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండు కొట్టివేత

## మూసీ ప్రాజెక్టుకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం

- ఏఐ, సైబర్ సెక్యూరిటీలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఇజ్రాయెల్
- సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి
- మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఇజ్రాయెల్ రాయబారి



02

## లగచర్లలో భూసేకరణ రద్దు

- ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం
- ఫార్మాసిటీ స్థానంలో ఇండస్ట్రియల్ పార్క్
- త్వరలోనే కొత్త నోటిఫికేషన్
- కాలుష్య రహిత కంపెనీలకు ప్రాధాన్యం

02

## శాలిబండ పోలీస్ స్టేషన్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

- దేశంలోని 8వ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా ఎంపిక
- తెలంగాణ పోలీస్ వ్యవస్థకు ఈ గుర్తింపు మరింత ప్రతిష్టను తీసుకొచ్చింది
- పోలీస్ స్టేషన్ బృందానికి డీజీపీ జితేందర్ అభినందనలు



# శాలిబండ పోలీస్ స్టేషన్‌కు జాతీయ స్థాయి గుర్తింపు


**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

శాలిబండ పోలీస్ స్టేషన్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చినందుకు తెలంగాణ డీజీపీ జితేందర్ అభినందనలు తెలిపారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం, శాలిబండ పోలీస్ స్టేషన్ దేశంలోని 8వ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా ఎంపికయ్యింది. ఈ ఘనతను భువనేశ్వర్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక డీజీపీ/ఐజీపీ కాన్ఫరెన్స్‌లో ప్రకటించారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థకు ఈ గుర్తింపు మరింత ప్రతిష్టను తీసుకొచ్చింది. ఈ సందర్భంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌ను, శాలిబండ పోలీస్ స్టేషన్ బృందానికి డీజీపీ జితేందర్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. "ఈ రోజు డీజీపీ/ఐజీపీ కాన్ఫరెన్స్‌లో శాలిబండ పోలీస్ స్టేషన్, దేశంలో 8వ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా ప్రకటించబడింది. హైదరాబాద్ సీపీ మరియు బృందానికి హృదయపూర్వక అభినందనలు. అందరికీ అభినందనలు.' తెలిపారు. ఈ గుర్తింపు తెలంగాణ పోలీస్ విభాగం యొక్క నిబద్ధత, నైపుణ్యం, సృజనాత్మక పోలీసింగ్ విధానాలకు నిదర్శనమని డీజీపీ స్పష్టంగా తెలియజేశారు. తెలంగాణ పోలీసులు ప్రజల భద్రత, సమర్థవంతమైన చట్ట అమలు, ఆదర్శప్రాయమైన సేవలు అందించడంలో తమ అంకితభావాన్ని నిరూపించుకుంటున్నారని ఈ జాతీయ పురస్కారం తెలియజేస్తుంది.

# కాంట్రవర్సీ వర్సీలపై కాదు.. పరిపాలనపై దృష్టి పెట్టండి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

జైలుకెళ్లిన వారు సీఎం అవుతారంటే బీఆర్ఎస్ నుంచి కవితకు ఆ అవకాశం ఉందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం తెలిసిందే. 'జైలుకెళ్లి వచ్చిన వారు సీఎం అవుతారనే ఆలోచనతో కేటీఆర్ పదేపదే జైలుకు వెళతానని చెబుతున్నారు. కానీ ఆ అవకాశం కవితకు ఉంది' అని సీఎం ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కాంట్రవర్సీ కోసం మాట్లాడటం.. ప్రజలను ఎంటర్‌టైన్ చేయడం ముఖ్యమంత్రి పని కాదని గుర్తించాలన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతోందని, కానీ రేవంత్ రెడ్డి ప్రతి ప్రసంగంలో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే వాటి గురించి మాత్రం ఆయన మాట్లాడటం లేదన్నారు. కాంట్రవర్సీ ప్రకటనల కంటే పరిపాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. బీఆర్ఎస్ పోరాటం వల్ల లగచర్ల పరిశ్రమను, ఇథనాల్ పరిశ్రమను రద్దు చేసుకున్నారని, అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను వెనక్కి ఇచ్చారని.. ఇలా తాము ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామన్నారు. ప్రభుత్వానికి ఏడాది అవకాశం ఇవ్వాలని కేసీఆర్ చెప్పడంతో తాము ఆగిపోయామని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడతూనే ఉంటామన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలన్నీ వెనక్కి తీసుకునేలా చేస్తామన్నారు.



# అత్యంత నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

తదితర అంశాలపై హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యత ఇస్తుండటంతో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్న సీఎం రేవంత్.. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయాలని పేర్కొన్నారు. అందుకోసం అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని.. ముఖ్యంగా ఇందిరమ్మ యాప్‌లో ఎలాంటి లోపాలు, లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

లబ్ధిదారులు ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకోవాలని ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని లబ్ధిదారులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ పథకం సమర్థవంతంగా కొనసాగించడానికి గృహ నిర్మాణ శాఖలో అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు.



**ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు ఇకపై 5 శాతం ఐఆర్...**

తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఐఆర్ పెంచుతూ జీవో జారీ చేసింది. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, యూనివర్సిటీల నాన్ టీచింగ్ స్టాఫ్, సహకార సొసైటీల ఉద్యోగులు, ఆయా సంస్థల పెన్షనర్లు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా మధ్యంతర భృతి అందుకోనున్నారు. మూల వేతనం (బేసిక్ పే)పై 5 శాతం ఐఆర్ పెంచుతున్నట్టు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వం గతేడాది అక్టోబరులో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఐఆర్ పెంచింది. తమకు కూడా పెంచాలన్న వివిధ వర్గాల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రేవంత్ సర్కారు ఈ మేరకు జీవో జారీ చేసింది.

# లగచర్లలో భూసేకరణ రద్దు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

లగచర్లలో ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. లగచర్లకు చెందిన 632 ఎకరాల భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంది. 580 మంది రైతుల నుంచి ఈ భూమిని సేకరించాలని 2024, ఆగస్టు 1న ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంది ప్రభుత్వం. దుద్యాల మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో ఫార్మా క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే నిర్ణయంలో భాగంగా లగచర్లలో 632 ఎకరాల పట్టా భూమిని సేకరించాలని ప్రభుత్వం భావించింది. అయితే 580 మంది రైతులు గిరిజనులు. వీరికి ఎకరం, అర ఎకరం భూమి మాత్రమే ఉంది. ఫార్మా కంపెనీలకు భూమిని ఇచ్చేందుకు స్థానిక రైతులు అంగీకరించడం లేదు. ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో తమకు ఆరోగ్య సమస్యలు వస్తాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇది కూడా భూములు ఇచ్చేందుకు అడ్డంకిగా మారింది. లగచర్లలో ఫార్మా క్లస్టర్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయసేకరణను ఈ నెల 11న నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ కార్యక్రమానికి వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సహా ఇతర అధికారులపై లగచర్ల గ్రామస్తులు దాడికి యత్నించారు. ఈ దాడి నుంచి కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులను పోలీసులు రక్షించారు. కడా అధికారి వెంకట్ రెడ్డిని స్థానికులు కొట్టారు. అడ్డుకున్న డీఎస్పీ పై కూడా స్థానికులు దాడికి దిగారు. ఈ ఘటనలో ఇప్పటికే పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

# మూసీ ప్రాజెక్టుకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ఇజ్రాయెల్ ముందుకు వచ్చిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు ఆ దేశ రాయబారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఆసక్తి కనబరచడం సంతోషంగా ఉందన్నారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణకు సహకరించాలని మంత్రి కోరారు. రక్షణ రంగం, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాటును అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తికి ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీపై అత్యాధునిక శిక్షణలో ఇజ్రాయెల్ మద్దతు కావాలని కోరారు. వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికతతో తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇజ్రాయెల్ నుంచి పరిశ్రమలు పెట్టేందుకు ఏ సంస్థ ముందుకొచ్చినా నైపుణ్యం కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉంటాయన్నారు. నూతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే తెలంగాణ నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త మలుపు



(మొదటి పేజీ తరువాయి)

ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం తనను ఇబ్బంది పెడుతోందని పిటిషన్‌లో ప్రభాకర్‌రావు పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో తాను కీలక స్థానంలో పనిచేశానని తెలిపారు. రాజకీయంగా తనను వేధిస్తున్నారని ఆరోపించారు. తాను తీవ్ర అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నానని ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను ఫ్లోరిడాలోని కుమారుని వద్ద ఉంటున్నానని తెలిపారు. కాగా, మరో వైపు అమెరికాలో తలదాచుకుంటున్న ప్రభాకర్‌రావును ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించేందుకు పోలీసులు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.ఈ కేసులో మరో నిందితుడు, టీవీ ఛానల్ ఎండి శ్రవణ్ రావు అమెరికాలోని చికాగోలో ఉంటున్నట్లు పోలీసులు కనిపెట్టారు.

# ఫుడ్ పాయిజన్ వెనుక ఆర్ఎస్పీ హస్తం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



రేవంత్ రెడ్డి పాలనను అడ్డుకోవాలని చూస్తున్నారని.. ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. వాంకిడిలో చనిపోయిన విద్యార్థి కుటుంబానికి ఒక ఇందిరమ్మ ఇల్లు, ఒక ఉద్యోగం ఇస్తున్నామన్నారు. గురుకుల విద్యార్థిని మరణాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారన్నారు. మా ప్రభుత్వంలో ఇది మొదటి ఇన్సిడెంట్.. చాలా బాధగా ఉందన్నారు. నిమ్స్‌లో ఆ అమ్మాయికి స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇచ్చామని, కానీ ఆమె చనిపోయిందన్నారు. మీ ప్రభుత్వంలో ఎవరినైనా చనిపోతే ఆదుకున్నారా? అంత బాధ మీకు ఉంటే ఆ అమ్మాయి కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో చాలా ఇన్సిడెంట్లు అయ్యాయి కానీ ఒక్క సారి కూడా అక్కడికి వెళ్ళలేదన్నారు. మా ప్రభుత్వంలో ఫుడ్ పాయిజన్ ఘటనకు బాధ్యులు అయిన అధికారులను కూడా సస్పెన్షన్ చేశామన్నారు. ఫుడ్ పాయిజన్ వెనుక ఒక అదృశ్య శక్తి పనిచేస్తుందని తెలిసిందన్న మంత్రి.. పూర్తి స్థాయి విచారణ చేస్తున్నామన్నారు. ప్రభుత్వాన్ని నడవకుండా చేయాలని ఒక ప్రణాళికతో డ్రామాలు చేస్తున్నారన్నారు. లగచర్లలో కలెక్టర్‌ను మర్డర్ చేయాలని చూశారని మంత్రి అన్నారు. మీరు మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల ఉసురు తీసుకోలేదా అంటూ ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయం కోసం 254 ఎకరాలు భూ సేకరణ చేస్తామన్నారు. గతంలో మహబూబాబాద్‌లో గిరిజనులను కొట్టించి మళ్ళీ అక్కడ మహా ధర్నా ఎలా చేస్తారని ప్రశ్నించారు.






# 'పట్నం'కు హైకోర్టులో ఊరట

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

లగచర్ల ఘటనలో అరెస్టయి చెర్లపల్లి జైలులో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని హైకోర్టు కొట్టివేసింది. ఇదే ఘటనపై వేర్వేరుగా కేసులు నమోదు చేశారని పట్నం నరేందర్ తరపు న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. లగచర్ల ఘటనలో పట్నం నరేందర్‌రెడ్డిపై బొంరాస్‌పేట పోలీసులు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరుగా కేసులు పెట్టకూడదన్న సుప్రీంకోర్టు తీర్పును పిటిషనర్ కోర్టులో ప్రస్తావించారు. దాడి ఆధారంగా వేర్వేరుగా కేసులు నమోదు చేశారని ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్‌లో ఉంచి శుక్రవారం వెలువరించింది. నరేందర్‌రెడ్డి తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన హైకోర్టు.. మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# 200 మంది ప్రయాణికులతో వెళ్తున్న పడవ బోల్తా

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ఉత్తర నైజీరియాలోని నైజర్ నదిలో ఘోర విషాదం చోటుచేసుకుంది. 200 మంది ప్రయాణికులతో వెళ్తున్న పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో 100 మంది మృతిచెందారు. మృతుల్లో ఎక్కువగా మహిళలు ఉన్నారు. కోగి రాష్ట్రం నుంచి పొరుగున ఉన్న నైజర్ రాష్ట్రానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మరో 100 మంది గల్లంతైనట్లు నైజర్ స్టేట్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రతినిధి ఇబ్రహీం తెలిపారు. సామర్థ్యానికి మంచి ప్రయాణం చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. లైఫ్ జాకెట్లు, సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కోగి రాష్ట్రం నుంచి నైజర్‌లో ఫుడ్ మార్కెట్‌కు వెళ్తుండగా ఈ పడవ ప్రమాదానికి గురైంది. గల్లంతైన వారిలో ఏడుగురు మృతి చెందారని.. మిగతా వారిని రక్షించేందుకు స్థానిక డైవర్లు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. బోటు మునగడానికి గల కారణాలను మాత్రం అధికారులు వెల్లడించలేదు. ఓవర్‌లోడ్ కారణంగానే ఈ ఘటన జరిగి ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మళ్లొక్క సారి పోరుబాట..

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తెలంగాణకు పునర్జన్మనిచ్చింది కరీంనగర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలు ఉద్యమ స్ఫూర్తి చూపకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. కరీంనగర్ జిల్లా అల్గునూర్‌లో దీక్షా దివస్ సభలో కేటీఆర్ ప్రసంగించారు. 1956 నుంచి 1968 వరకు తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. 1969 నుంచి తెలంగాణ ఉద్యమం మొదలయ్యిందన్నారు. తొలిదశ ఉద్యమంలో 370 మంది బలిదానం అయ్యారని.. 1971 నుంచి 30 ఏళ్ళ పాటు మేధావులు ఉద్యమకారులు ఎదురు చూశారన్నారు. అప్పుడే కలిసివచ్చే కాలానికి కేసీఆర్ నడిచి వచ్చాడన్నారు. కరీంనగర్ సింహగర్జనతో కేసీఆర్ ఉద్యమబాట పట్టాడన్నారు. పదవులు త్యాగం చేసి 2001లో టీఆర్ఎస్‌ను స్థాపించి రాజీలేని పోరాటం చేశారన్నారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. 2001 నుంచి 2014 వరకు ప్రజా ఉద్యమం సాగించారన్నారు. ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమంతో విధిలేని పరిస్థితుల్లో అనాడు కాంగ్రెస్ రాష్ట్రం ఇచ్చిందన్నారు. రాష్ట్రం సాధించిన ఘనత కేసీఆర్, తెలంగాణ ప్రజలకు దక్కుతుందన్నారు. సోనియా తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ అడుక్కునే పరిస్థితి అంటుండు నేడు గద్దెనెక్కిన వాళ్లు అంటున్నారని.. కేసీఆర్ కాలి గోరుకు సరిపోడన్నారు. ఎక్కడికైనా పోదాం.. ఏడాది పాలన ఎలా ఉందో ప్రజలు చెబుతారన్నారు. ఏదో సాధించినట్లు విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ళ కాంగ్రెస్ పాలన కర్కశత్వం వల్ల వందల మంది ఆత్మబలిదానం చేశారన్నారు. బలిదానాలు ఆపడానికి అనేక రకాల పోరాటం చేశామన్నారు. మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు ఉందన్నారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా కేసీఆర్ దీక్ష స్ఫూర్తితో పోరుబాట పోరాడుదామని బీఆర్ఎస్ నేతలకు సూచించారు.





# సోనియా ఇవ్వకపోతే తెలంగాణ వచ్చేదా..?


**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పట్ల కృతజ్ఞతతో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో ఆయన పర్యటించారు. కొత్త కొండ వీరభద్రస్వామిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. సోనియా గాంధీ ఇవ్వకపోతే తెలంగాణ ఏర్పడేదా అని బీఆర్ఎస్ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. 'తెలంగాణ సాధనకు ఎందరో బలిదానం చేశారు. ప్రజాస్వామ్యయుతంగా పార్లమెంటులో ఆనాడు తెలంగాణ బిల్లు పెట్టారు. తల్లిని చంపి బిడ్డను ఎత్తుకుపోయారని ప్రధాని మోడీ ఆరోపించారు. ప్రధాని వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడట్లేదు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో ఎందుకు వివక్ష చూపిస్తున్నారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.





ప్రజాభూమి


NORTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
CORPORATE OFFICE : WARANGAL
ABSTRACT
TGNPDCL/WGL – Proposal for erection of 33/11KV Sub-Station at Nukkalamarri (V) in Vemulawada Rural (M) of Karimnagar Division of Operation Circle Karimnagar - Administrative Approval and Technical Sanction under T&D – Orders issued.
N.O.O (CE/Projects) Ms.No.401 Dt.05.11.2024.
Read the following:-
(1) N.O.O. Cs Ms.No.461, Dt: 07.01.2013.
ORDER:
1. It is reported from the field that the consumers of Nukkalamari village are getting more number of interruptions due to lengthy loaded feeders because of increasing in loads, day to day demand and loads are increasing day by day.
2. In view of the above, it is proposed for erection of 33/11KV Sub-Station at Nukkalamarri (V) in Vemulawada Rural (M) of Karimnagar Division of Operation Circle Karimnagar with a provision of 1x5.0 MVA Power transformer and 3 nos. 11KV feeders namely Feeder-1, Feeder-2 & Feeder-3.

## నూకలమర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు

**ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ రూరల్ఫ**

వేములవాడ గ్రామీణ మండలం నూకలమర్రి గ్రామంలో రూ.2.33 కోట్లతో 33/11 కేవీ సబ్ స్టేషనన్ను ప్రభుత్వ వీప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు. సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్థులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి రాజన్న స్వామి దర్శనార్థం వచ్చిన నేపథ్యంలో భారీగా ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు.

## టిప్పర్ లారీ బోల్తా.. డ్రైవర్ కు గాయాలు



**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం:**

అదుపుతప్పి టిప్పర్ లారీ బోల్తాపడిన ఘటన గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ చోటా సాకేత్ కు గాయాలయ్యాయి. డ్రైవర్ ను వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించారు. గుండ్లపల్లి నుండి పోత్తుర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కాంక్రీట్ లోడుతో కొండాపూర్ నుండి జంగపల్లి వైపు వెళ్తుండగా టిప్పర్ లారీ ప్రమాదానికి గురైంది. టిప్పర్ లారీ బోల్తా పడిన సమయంలో ప్రక్కన వాహనాలు కాని రోడ్డు సిబ్బంది ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని రోడ్డు పనుల్లో భాగంగా డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.



## పెరుగుతున్న కుక్కల బెడద

**ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ :**

వేములవాడ పట్టణంలో రోజురోజుకీ కుక్కల బెడద పెరిగిపోతోంది. పట్టణంలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ భక్తులను, పట్టణ వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గతంలో చాలాసార్లు కుక్కల దాడిలో పలువురు గాయపడ్డారు. కుక్కల బెడద నుంచి రక్షించాలని మున్సిపల్ అధికారులకు విన్నవించినప్పటికీ స్పందించట్లేదని పలువురు పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వేములవాడ సిగలో మరో మణిహారం

**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు**

**ప్రజా భూమిప్రతినిధి వేములవాడ :**

ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన బ్లడ్ బ్యాంక్ వేములవాడలో ఏర్పాటు.బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కొరకు వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 1000గజాల స్థలం కేటాయింపు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు స్థల కేటాయింపు పత్రాలు అందజేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంత రావు.త్వరలోనే రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ అధ్యక్షులు,రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా భూమి పూజ నిర్వహణ.ఈ బ్యాంక్ ఏర్పాటుతో వేములవాడ ప్రాంతంతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు అత్యవసర సమయంలో రక్తం కావాల్సిన వారికి తప్పనున్న కష్టాలు.బ్లడ్ బ్యాంకు ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న సిరిసిల్ల జిల్లా ప్రజలు.

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కామెంట్స్**

వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు, రాజన్న భక్తులకు అత్యవసర సమయాల్లో రక్తం సులువుగా



దొరుకుతుంది...రాజన్న భక్తులతో పాటు ఈ ప్రాంత ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వేములవాడలో ఈ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయిస్తున్నాం...ప్రస్తుతానికి భవన నిర్మాణం కొరకు ఆసుపత్రి ఆవరణలో 1000 గజాల స్థలాన్ని కేటాయించాం.. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత ఇంకా అవసరమైన స్థలం కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.ఈ బ్యాంకు ఏర్పాటుతో రక్త పరీక్షలు, ప్లాస్మా, ప్లేట్లెట్స్ తగ్గడం, పెరగడం, తలసేమియాతో బాధపడుతున్న బాధితులకు రక్త సమస్యలకు సంబంధించిన పరిష్కారం దొరుకుతుంది. స్థానికంగా బ్లడ్ బ్యాంకులు అందుబాటులో లేక ఇన్ని రోజులు కరీంనగర్, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లిన ఈ ప్రాంత ప్రజల రక్త కష్టాలు దీంతో తీరనున్నాయి.జిల్లాకు సంబంధించిన రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ను వేములవాడలో ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన సొసైటీ గౌరవాధ్యక్షులు రాష్ట్ర గవర్నర్ మరియు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులకు ఈ ప్రాంత ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాం. త్వరలోనే భవన నిర్మాణం చేపట్టి త్వరగా సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను కోరుతున్నాం...

# డిసెంబర్ 1నుండి ప్రజా పాలన విజయోత్సవాలు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజాభూమి బ్యూరో, కరీంనగర్ :**

డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు జిల్లాలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. విజయోత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులతో కలెక్టరేట్ పమేలా సత్పతి కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయోత్సవాల సందర్భంగా జిల్లాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నామని తెలిపారు. విద్యాశాఖ తరపున విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వైద్య శాఖ తరపున హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లాలో నర్సింగ్ కళాశాల, ట్రాన్స్ జెండర్ క్లినిక్, కళాభారతి ప్రారంభోత్సవాలు చేస్తామని అన్నారు. డిసెంబర్ 9 వరకు అన్ని శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో షెడ్యూలు ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష**

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్, మంచినీరు, రోడ్లు వంటి సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు.

**వసతి గృహాలను సందర్శించాలి**




మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తమ పరిధిలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలను విధిగా సందర్శించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. విద్యార్థులకు ఇస్తున్న పోషకాహారాన్ని తనిఖీ చేయాలన్నారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, హాజరు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించాలన్నారు. ముఖ్యంగా పరిశుభ్రమైన తాగునీటి సరఫరా పై తమకు నివేదిక ఇవ్వాలని అన్నారు.

**సర్వే 100 శాతం పూర్తి చేయాలి**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 100% పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ కారణాల రీత్యా అక్కడక్కడా కొన్ని ఇండ్లు మిగిలిపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పూర్తయిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేసుకునేందుకు మండల ప్రత్యేక అధికారులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ముద్రించిన "ప్రజారోగ్యంకుటుంబ సంక్షేమం" కరదీపికను కలెక్టర్ ఆవిష్కరించారు. సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలపై ఈ కరదీపిక వైద్య సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనా న్ని విజయవంతం చేయండి

**సభ స్థలిని పరిశీలించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనీ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ మైదానం సభ స్థలిలో భూమి పూజ చేసి ఏర్పాట్లను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఊపాధ్యాయులు, ఎల్ఐసి ఉద్యోగులు, డాక్టర్లు లు వివిధ రంగాల ప్రముఖులు, భారీ ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు..ఆయన వెంట v రవీందర్ రెడ్డి, ఎర్రం శెట్టి మునిందర్ ,మహిపాల్ రెడ్డి,యూత్ లీడర్ కోమటిరెడ్డి అశోక్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు





## రేవంత్ కు అధికారం ఉండొచ్చు కాని ప్రజల గుండెల్లో కే సీ ఆర్ ఉన్నాడు

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

రేవంత్ కు అధికారం ఉండొచ్చు కానీ ప్రజల గుండెల్లో మాత్రం కే సీ ఆర్ అంటే ఎనలేని అభిమానం ఉందన్నారు. సీ ఎం రేవంత్ రెడ్డి పై బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో మన మీద తుపాకీ పెట్టినోడు ఇప్పుడు ఏదేదో వాగుతున్నడని సెటైర్ వేశారు శుక్రవారం రోజున అలుగునూర్లో బీ ఆర్ ఎస్ ఆద్వర్యంలో నిర్వహించిన దీక్షా దీవస్ లో ఆయన పాల్గొని మాట్లాడారు కే సీ ఆర్ హిమాలయమైతే నువ్వు ఆయన గోటికి సరిపోవని అన్నారు ఎన్నో అబద్ధపు హామీలు ఆరు గ్యారంటీలు మాటలు చెప్పి కాంగ్రెస్ వాళ్ళు అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు ఇవాళ తెలంగాణలో ని గురుకులాల్లో విద్యార్థులకు కనీసం సరైన భోజనం పెట్టలేక వాళ్ళు చనిపోతున్న పరిస్థితులు తలెత్తాయని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పాలన గురించి తెలంగాణ ప్రజలను అడిగితే బోరున విలపిస్తున్నారు అని తెలిపారు కే సీ ఆర్ చేసిన ఆమరణ దీక్ష కారణంగానే విధి లేని పరిస్థితుల్లోనే కాంగ్రెస్ తెలంగాణను ఇచ్చిందని ఆరోపించారు కే సీ ఆర్ దీక్ష స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ మీద పోరటం చేయాలని గులాబి శ్రేణులకు కే టీ ఆర్ పిలుపునిచ్చారు కే సీ ఆర్ నాయకత్వం అమరుల ప్రాణత్యాగం,కాంగ్రెస్ కార్కశత్వం వల్ల తెలంగాణ సాదించమన్నారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు పోరాటం చేయాలన్నారు రాబోయే నాలుగేళ్లు ప్రజల తెలంగాణ పక్షాన పోరాడదామని అన్నారు.



## నేర విచారణ మరింత సమర్థవంతంగా ఉండాలి



**ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ :**

వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు నేర సమీక్ష సమావేశాన్ని ఎస్పి అఖిల్ మహాజన్ నిర్వహించారు. నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పై అవగాహన

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు స్తానిక మండల రిసోర్స్ కేంద్రం నందు శుక్రవారం రోజు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ భోజనం తయారు,శుచి , శుభ్రత,బియ్యం నిల్వ చేసే విధానం గురించి తెలిపారు పి ఎఫ్ ఎం ఎస్ ల పై పూర్తిగా అవగాహన కల్పించారు ఐ ఈ ఆర్ పి గణేష్ ప్రశస్త నిర్ధారణ రెండవ దశ గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎమ్ లు దేవా శంకర్,శ్రీనివాస్,వాసవి,ప్రధానోపాధ్యాయులు సీ ఆర్ పీ లు రాజ్కుమార్, నారోత్తం,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్ కు సన్మానం

**సన్మానించిన కరీంనగర్ జిల్లా మేదరి సంఘం నాయకులు**
**మేదరి సంఘాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

**ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ :**

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన కనికరపు రాకేష్ ను వారి నివాసంలో శుక్రవారం కరీంనగర్ జిల్లా మేదరి సంఘం నాయకులు పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు మధిర రవీందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేదరి కులాన్ని పాలకులు గుర్తించలేదని, గత ప్రభుత్వాలు సంచార జాతులుగా గుర్తించబడ్డ మేదరి కులాన్ని పట్టించుకోకపోవడం, రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించకపోవడం చాలా బాధాకరమని, ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మేదరి ముద్దుబిడ్డ రాకేష్ ను వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించడం సంతోషకరమైన విషయమని, మేదరి కులాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపి రెడ్డి లచ్చయ్య మాట్లాడుతూ వెనుకబడిపోయిన మేదరి కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడంతోపాటు, మేధరులను అన్ని రంగాల్లో ఆదుకోవాలని, వేములవాడ పట్టణంలో మేదరి కులానికి సంబంధించిన ట్రస్ట్ ఏర్పాటుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహాయ సహకారాలు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మధిర రవీందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకుల రాజనర్సు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపిరెడ్డి లచ్చయ్య, కరీంనగర్ నగర అధ్యక్షులు ఏకుల రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిలువేరి సత్యనారాయణ, కొత్తపల్లి మండల అధ్యక్షులు మదిరె గంగాధర్, జిల్లా కోశాధికారి పర్ల రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి మొలుగూరి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు సూరినీడ బాలయ్య, పట్టణ గౌరవ అధ్యక్షులు పిట్టల కనకయ్య, పట్టణ కోశాధికారి ఎనగందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# సాగునీరు అందేదెప్పుడో?

**ప్రజాభూమి ప్రతినిధి, మల్లాపూర్:**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కోసం విలువైన భూములను త్యాగం చేసిన నిర్వాసితులకు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. పునరావాస గ్రామాల రైతుల పంటలకు సాగునీరు అందక అష్టకష్టాలు పడుతున్నారు. గ్రామాల రైతులు పలుమార్లు ఎస్సారెస్పీ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. మల్లాపూర్ మండలంలో ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి గ్రామాలైన సంగెం, శ్రీరాంపూర్, రత్నాపూర్, కొత్తదాంరాజుపల్లి, పాతదాంరాజుపల్లి, వెంపల్లి, వెంకట్రావుపేట గ్రామాల్లోని వందలాది ఎకరాలకు ఏళ్ల తరబడి సాగునీరు అందకపోవడంతో ప్రత్యామ్నాయ వనరులతో పంటలను సాగు చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఎస్సారెస్పీ ప్రధాన కాలువ నుంచి డి29 కాలువ ద్వారా మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాలకు సాగునీటిని సరఫరా చేస్తున్నారు. కాల్వ పైభాగంలో ఉన్న ముత్యంపేట, రాఘవపేట, సిరిపూర్, చిట్టాపూర్, సిరిపూర్ గ్రామాల వరకు మాత్రమే సాగునీరు వస్తుంది. వర్షాలు సమృద్ధిగా కురిసి వ్యవసాయబావులు నిండితే తప్ప పంటలను సాగుచేసుకోలేని స్థితిలో అన్నదాతలు ఉన్నారు. నాలుగు సంవత్సరాల కిందట మండలంలోని మొగిలిపేట పెద్దచెరువు కిందిభాగంలో కాలువ లైనింగ్ పనులకు ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేయగా పనులు దక్కించుకున్న గుత్తేదారు రెండు కిలోమీటర్ల మేర పనులు చేపట్టి మిగతా పనులు వదిలేశారు. లైనింగ్ లేకపోవడం, భారీ వర్షాలకు గండ్లు పడటంతో కాలువలోకి వచ్చిన వర్షం నీరు గోదావరిలోకి చేరుతోంది. ఆయకట్టు చివరి పరిధిలో కాలువలకు లైనింగ్ పనులు చేపట్టడంతో పాటు డి29 కాలువ ఎగువ భాగంలో ఉన్న తూంలకు షట్టర్లు అమర్చితే సాగునీరు అందే పరిస్థితులున్నాయి. ఇటీవల ఎస్సారెస్పీ డీఈ, ఈఈల బృందం కాలువలను పరిశీలించింది. అధిక వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతు చేపట్టేందుకు అధికారుల బృందం ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపింది. వచ్చే ఖరీఫ్ సీజన్‌లోపు పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకొంటున్నట్లు ఎస్సారెస్పీ ఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి..
- గ్రానైట్ క్వారీలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి..
- ప్రతి క్వారీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలి..
- కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాభూమి బ్యూరో, కరీంనగర్ :**

జిల్లాలో ఖనిజ అభివృద్ధి సంస్థ పరిధిలోకి వచ్చే కంకర, గ్రానైట్ తదితర క్వారీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈ మేరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిబంధనలు అతిక్రమించకుండా చూడాలని ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నీటి పారుదలశాఖ, భూగర్భగనులశాఖ, రెవెన్యూ శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు. గ్రానైట్ క్వారీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, ఏలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కంకర గ్రానైట్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లాలోని ప్రతి క్వారీ ప్రవేశ ద్వారం, బయటకు వెళ్లే ద్వారంతో పాటు పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలన్నారు. 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.వీటి మానిటరింగ్ ను నిర్వాహకులకు కాకుండా అధికారులు చూసుకోవాలని సూచించారు.డిఫాల్ట్ అయిన 67 క్వారీల్లో పనులు జరగడానికి వీల్లేదన్నారు.ఆ క్వారీలకు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని ఆదేశించారు. వే బిల్లులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తే సీజ్ చేయాలన్నారు.దీనిపై అటవీ, రవాణా, పోలీస్, రెవెన్యూ, ఖనిజశాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు అన్ని రకాలుగా క్వారీలను తనిఖీ చేసి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో rdo మహేశ్వర్,మైనింగ్ ఏడి రామాచారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# రైతు పండుగ కు ఆహ్వానం

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

ఈ నెల 30 వ తేదీన(శనివారం) రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని 15 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమము నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులందరూ తమ గ్రామాలకి సమీపంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్న రైతు వేదికలకు పెద్ద ఎత్తున తరలివచ్చి, సీఎం ప్రసంగాన్ని వీక్షించాలని జిల్లా కలెక్టర్ కోరారు. చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, గన్నేరువరం, తిమ్మాపూర్, చిగురు మామిడి, మానకొండూరు, హుజురాబాద్ రైతు వేదికల తో పాటు కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి, శంకరపట్నం మండలంలోని కేశవపట్నం, వి సైదాపూర్ మండలంలోని సైదాపూర్, జమ్మికుంట మండలంలోని తనుగుల, వీణవంక మండలంలోని చల్లూర్, ఇల్లందకుంట మండలంలోని మల్యాల రైతు వేదికల్లో ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రైతులందరూ పాల్గొని ఈ ప్రత్యక్ష ప్రసారం వీక్షించి రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రైతులకు డీలర్లు సరైన సూచనలు ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**




విత్తనాలు, ఎరువుల కోసం వచ్చిన రైతుకు ఇన్‌పుట్ డీలర్లు సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కృషి భవనంలో ఇన్ పుట్ డీలర్లకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై డిప్లమా కోర్సు శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. 40 మంది డీలర్లకు సంవత్సరం పాటు వారానికి ఒకరోజు ఈ శిక్షణ ఇవ్వనున్నారు. క్షేత్రస్థాయిలో డీలర్లను వివిధ పరిశోధన కేంద్రాలకు, వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎక్కువగా డీలర్లని నమ్మితారని, అందువల్ల రైతులకు డీలర్లు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకుగాను ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం గురించి తెలియజేస్తామన్నారు. వారు రైతులకు సూచిస్తారని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతు ఎంత ముఖ్యమో డీలర్లు అంతే ప్రధానమని అన్నారు. డీలర్లను రైతులు నమ్ముతారని, వారి సలహాలను రైతులు తప్పనిసరిగా పాటిస్తారని తెలిపారు. సొంత లాభం కోసం కొంతమంది డీలర్లు రైతులను మోసగిస్తూ నాసిరకం ఎరువులు, విత్తనాలు విక్రయిస్తున్నారని అన్నారు. దీనివల్ల రైతు కుటుంబం 6 నెలల శ్రమ వృధా అవుతుందని ఆవేదన చెందారు. విడిగా విత్తనాల విక్రయం, గడువు తేదీ ముగిసిన ఎరువులు, విత్తనాలు, నకిలీ పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. రైతుకు లాభం చేకూర్చే సూచనలు ఇస్తూ నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాగ్యలక్ష్మి, ఆత్మా పీడీ చత్రు నాయక్, డిహెచ్ఓ శ్రీనివాస్, శాస్త్రవేత్తలు మధుకర్, మహేష్, రైతు శిక్షణా కేంద్రం అధికారి మమత, స్రవంతి పాల్గొన్నారు.



# రజకులు అన్ని రంగాల్లో రాణించాలి..

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**

రజకులు అన్ని రంగాల్లో రాణించాలని,రజకులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో రజక కమ్యూనిటీ హాల్ భవనమును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రజక సంఘం నాయకులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి వారు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘము రాష్ట్ర అధ్యక్షులు బస్వారాజు శంకర్,ఉపాధ్యక్షులు గంపల శ్రీనివాస్,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,రజక సంఘము అధ్యక్షులు వరుకొలు సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు వరుకొలు తిరుపతి,గౌరవ అధ్యక్షులు పున్నం నర్సయ్య,సంఘము సభ్యులు వరుకొలు సారయ్య, కనుకయ్య, ఐలయ్య,వరుకొలు బాలయ్య, పోచయ్య, కొమురయ్య, పున్నం ఆశయ్య, వరుకొలు కనుకయ్య, వెంకటేష్,రవీందర్, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి..

**ప్రజాభూమి ప్రతినిధి, కోహెడ:**

మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మండల బాధ్యులు బందెల రాజమౌళి అన్నారు. శుక్రవారం కోహెడ మండల పరిధిలోని వరుకోలు గ్రామంలోని మాజీ సర్పంచ్ గోగుల రామస్వామి ఆధ్వర్యంలో మాలాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ ఒకటిన హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహగర్జన సభ పోస్టర్లను వరుకోలు గ్రామంలో ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కేడంరాజు,మోల రమేష్, బందెల రాజయ్య, పాటి అనిల్,మాలల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# నేడు రాజన్న ఆలయంలో మహాలింగార్చన

**ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ :**

కార్తీక మాసం ముగుస్తున్న నేపథ్యంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు మహాలింగార్చన నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. మాస శివరాత్రి పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, మహాన్యాసక రుద్రాభిషేకం, పరివార దేవతలకు పూజలు నిర్వహించారు. సాయంత్రం మహా లింగార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మహిళలు,పిల్లల సంక్షేమానికే శుక్రవారం సభ..



- ప్లాస్టిక్ నిషేధాన్ని ఈ సభ ద్వారా ప్రచారం చేయాలి...
- ముదిమాణిక్యం,నావబుపేట గ్రామాల్లో గ్రామ పంచాయతీల ప్రారంభోత్సవం...
- రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న శుక్రవారం సభ మహిళలు,పిల్లల సంక్షేమానికి ఎంతో దోహదపడుతోందని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.చిగురుమామిడి మండల కేంద్రంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన,నవాబుపేట గ్రామంలో రజక సంఘం కమిటీ హాల్ భవనమును,యాదవ సంఘం కమిటీ హాల్ భవనమును,ముదిమాణిక్యం, నవాబుపేటలో గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభోత్సవం చేశారు.గ్రామపంచాయతీ ఆవరణలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా అంగన్ వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ చేశారు. బాల్య వివాహ ముక్త భారత్ పోస్టర్ ఆవిష్కరించారు. గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మహిళా తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అప్పుడే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.గర్భిణీ,బాలింతల ఆరోగ్యం పట్ల శుక్రవారం సభలో చక్కటి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.మహిళా సమస్యల పరిష్కారానికి ఈ సభ వేదికగా నిలుస్తోందని అన్నారు.ప్లాస్టిక్ నియంత్రించాలని నినాదాన్ని కూడా శుక్రవారం సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రతి గ్రామంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ప్లాస్టిక్ వినియోగానికి చెక్ పెడతామని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గ్రామస్థాయిలో అధికారులందరి సమన్వయంతో గత ఆరు నెలలుగా ఈ శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభ ద్వారా గర్భిణీలు, బాలింతలు చిన్నారులు తీసుకోవాల్సిన ఆహారాన్ని సూచిస్తారని తెలిపారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండేలా అంగన్వాడి, ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు సమన్వయంతో తల్లులకు తగు సూచనలు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు సుమారు రూ.50 వేలు ఖర్చయ్యే 60 రకాల పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనివల్ల ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,పాల్గొన్నారు.




# కేసీఆర్ ఆనవాళ్లు చెరపడం ఎవరి తరమూ కాదు

- రాహుల్ కోసం హైడ్రా.. అల్లుడి కోసం లాగచర్ల పార్మా కాంపెనీ
- రేవంత్ ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే వదిలిపెట్టాం
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి









**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్:**

రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ కోసం హైడ్రా, తన అల్లుడి కోసం లగచర్ల ఫార్మా కంపెనీ భూములు అని బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద దీక్షా దివాస్ నిర్వహించారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి చిత్రపటాలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం దీక్ష దివస్ లో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి నాంది పలికిన రోజును మననం చేసుకోవడం జరుగుతుందన్నారు. కేసీఆర్ ఉద్యమం చేసేటప్పుడు ఎంతో మంది అవహేళన చేశారనీ, కానీ 14 ఏళ్లు సబ్బండ వర్గాలను ఏకం చేసి ధర్నాలు, పోరాటాలు, పాదయాత్రలు, రాస్తారోకోలు, రైల్ రోకోలు చేయడం మూలంగానే డిల్లి లో ప్రత్యేక రాష్ట్ర సెగ తగిలిందని వివరించారు. సమైక్య వాదులు ముంచుతున్నరని, అహింసతోనే తెలంగాణ తీసుకు రావాలని కేసీఆర్ దీక్ష చేపట్టారన్నారు. ప్రభుత్వం కుట్ర పన్ని పోలీసులతో దీక్షను భగ్నం చేసీ కేసీఆర్ ను అరెస్ట్ చేసి తీసుకెళ్లారని గుర్తు చేశారు. కానీ అదే దీక్షా తెలంగాణ రాష్ట్రం సాధించడంలో సఫలీకృతం అయ్యిందన్నారు. ఇందులో ఎంతో మంది అమరులయ్యారు. కేసీఆర్ ఆమరణ నిరహార దీక్ష చేపట్టారు కాబట్టే తెలంగాణ తెచ్చుకున్నామని తెలిపారు. కానీ రాష్ట్రంలో ఎప్పడూ రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉండేదని, ఆడబిడ్డలకు మంచి నీటి గోస వంటి సమస్యలు వాటన్నిటినీ కేసీఆర్ పరిష్కరించి ప్రజల్లో చెరగని ముద్ర వేశారన్నారు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న సీఎం కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరి వల్ల కాదన్నారు. జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు చేయకుంటే పాద యాత్ర చేస్తామని అల్టిమేటం ఇస్తేనే పంటను కొన్నారని తెలిపారు. రాహుల్ గాంధీ కళ్ళల్లో సంతోషం చూడాలని హైడ్రా తెచ్చారని, అల్లుడి కళ్ళలో ఆనందం చూసేందుకు లగచర్ల భూముల పై కన్నేశాడని ఆరోపించారు. ఏడాది అవకాశం ఇచ్చాం.. ఇక మీ పని పడతామని హెచ్చరించారు. అద్వానమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని విమర్శించారు. సమైక్యంగా కలిసి ప్రభుత్వం పై పోరాడుదామని పిలుపునిచ్చారు. హరీష్, కేటీఆర్ మాటలకే రేవంత్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని, రేవంత్ రెడ్డి పాలన తీరుపై నియల్దీసేందుకు కేసీఆర్ త్వరలో బయటకు రాబోతున్నాడన్నారు. కాంగ్రెస్ నాయకులారా ఇది ఆరంభం మాత్రమే మీ అంతు చూస్తామని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవెర్చే వరకు వదిలిపెట్టమని అన్నారు.

**కేసీఆర్ దీక్ష చరిత్రలో నిలిచిపోతుంది...**

**- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కేసీఆర్ దీక్ష చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ముందుకెళ్లడం వల్లనే తెలంగాణ సాధ్యమైందని తెలిపారు. కేసీఆర్ దీక్ష ఉద్యమం వల్లనే తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ కు ఆనాడు సపోర్ట్ చేయడం జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని రేవంత్ రెడ్డి చెప్తున్నారని, కేసీఆర్ ఇక శక్తి అని ముట్టుకుని చూస్తే తెలుస్తుందని చెప్పారు. పదేళ్ల కేసీఆర్ పాలన రామ రాజ్యంలా కొనసాగిందన్నారు. రేవంత్ పాలనలో హామీలను నెరవేర్చకపోగా అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ బిఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. సమస్యల పైన ప్రశ్నించడం వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ హామీలను నెరవేర్చే వరకు ఉద్యమం కొనసాగించాలని కోరారు. కేసీఆర్ పాలన వచ్చే వరకు కష్టపడి పని చేయాలని, కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ దీక్షలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి కంటారెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, శేఖర్ గౌడ్, ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, మామిడ్ల ఆంజనేయులు, హరి కృష్ణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

---



## ప్రజా సేవ కోసమే బరిలో ఉంటున్న..

**మదనం గంగాధర్**

**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్:**

ప్రజలకు సేవ చేసేందుకు మరింత చేరువ కావాలని ఉద్దేశంతోనే గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ బరిలో నిలబడుతున్నట్లు మదనం గంగాధర్ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో భవన్ లో గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి మదనం గంగాధర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార జీవనం సాగిస్తూ, అంచెలంచెలుగా ఎదగడం తో నా జీవితంలో ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి నీ అన్నారు. డి.ఎస్.పి గా ఉండి ప్రజల కు సేవ చేసాను కానీ కొంత వరకే సేవ కు పరిమితం అయ్యానని పూర్తిగా సేవ చేసేందుకు ముందుకు సాగేందుకు మీ ముందుకు వస్తున్నారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు వేసేది మేధావులు, చదువుకున్న నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మికులు, ఉంటారని వారి సమస్యల తో బాధపడుతున్న వారు ఉంటారని వారి సమస్యల పరిష్కారం చేసేందుకు ముందు ఉంటానని అన్నారు. పట్టభద్రుల ప్రోత్సాహంతోనే తను మరింత ముందుకు ఉత్సాహంగా వెళ్తునని అన్నారు. పట్టభద్రుల ఎన్రోల్మెంట్ ప్రక్రియ ను తేదీలను పొడిగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాశానని వారు కూడా సానుకూలంగా స్పందించారని అన్నారు.

## అట్టహాసంగా వైజ్ఞానిక ప్రదర్శన





**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్ :**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఈ ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రం వెస్లీ పాఠశాలలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్రదర్శన 2024 వైజ్ఞానిక ప్రదర్శన అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, సంబంధిత ఉపాధ్యాయ సంఘ ప్రతి నిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్ర జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఈ నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు సైన్స్, గణితాన్ని ఇష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమస్యకు పరిషారం చూపడానికి, నూతన ఆవిష్కరణలకు సైన్స్, గణితము దోహదపడుతాయన్నారు. ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక విద్యార్థులు ప్రదర్శనలో చూపించిన అంశాలను వాటిని ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో పాటు విజ్ఞానాన్ని పెంపొందించాలని చెప్పారు. ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత 53 సహజ వ్యవసాయం 42, రవాణా కమ్యూనికేషన్ 70, విపత్తుల నిర్వహణ 43, వ్యర్థాల నిర్వహణ 45, గణిత నమూనా 48, ఇన్స్ ఫైర్ 36, విద్యార్థినీ విద్యార్థులు 337 అంశాలలో అద్భుత ప్రతిభ కనబరిచారు. అంతకు ముందు కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలో పిల్లలు ప్రదర్శించిన అంశాలను పరిశీలించి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఎంఈఓ నీలకంఠం, జిల్లా స్థాయి వివిధ ఉపాధ్యాయ అధ్యక్ష, ప్రధాన కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**ప్రజాభూమి ప్రతినిధి, తూప్రాన్ :**

అభివృద్ధి పదంలో తూప్రాన్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిల్ల జ్యోతికృష్ణ అన్నారు. కోటి యాభై లక్షలతో తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో చేపడుతున్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, ఓపెన్ డ్రైన్ల పై స్లాబ్ల నిర్మాణం పనులను చేపట్టామన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని 16వ వార్డులో ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డితో కలిసి పరిశీలించారు. మున్సిపల్ లో చేపడుతున్న పనులన్నీటిని నాణ్యతగా తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీశైలం



గౌడ్, నాయకులు పల్లెర్ల రవీందర్ గుప్తా, ఉమర్ తదితరున్నారు



## దీక్ష దివాస్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

**ప్రజాభూమి ప్రతినిధి, చిన్న శంకరంపేట :**

'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' అనే నినాదంతో ఉద్యమాన్ని ఉధృతం చేసిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తన ప్రాణాలను సైతం ప్రణంగా పెట్టడం జరిగిందని కేసీఆర్ తలపెట్టిన ఉద్యమంతోనే తెలంగాణ ఏర్పడిందని మెదక్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్చార్జి కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు, మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న దీక్ష దివాస్కు చిన్న శంకరంపేట మండల నుండి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి సుమారు 200 బైక్ లతో ర్యాలీగా మెదక్ తరలి వెళ్లారు, అనంతరం మెదక్ బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి తో పాటు నాయకులు మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నవంబర్ 9వ తేదీన తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అని నినాదంతో దీక్ష చేపట్టడం జరిగిందని దీక్ష దీవాస్ పురస్కరించుకొని వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, కేటీఆర్ పిలుపుమేరకు మెదక్ తరలివెలడం జరుగుతుంది అని వార్తలు తెలిపారు, ఎన్నికల సమయంలో అమలు గాని హామీలను గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని తెలంగాణ రాష్ట్ర ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని సారే రావాలి కేసీఆర్ ఉండాలి అనే ఆలోచనతో రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే 100 సీట్లకు పైగా బి ఆర్ ఎస్ గెలుచుకోవడం తత్వమని వారన్నారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు సత్యానారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, కొండల్‌రెడ్డి, కుమార్ గౌడ్, సంఘ స్వామి, శ్రీనివాస్ రెడ్డి, మంచాల లక్ష్మణ్, నరేష్, రాజ్‌కుమార్, చంద్రం పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**ప్రజాభూమి ప్రతినిధి, జగదేవ్‌పూర్:**

జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ సమీపంలోని అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయ హుండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. అమ్మవారికి 138 రోజులకు 8,33,393 ఆలయ ఈవో రవికుమార్ తెలిపారు.అమ్మవారికి కానుకలు రూపంలో వచ్చిన ఆదాయాన్ని అమ్మవారి ఆలయ ఖాతాలో జమ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రాజరాజేశ్వరి సేవా సమితి వారు, డైరెక్టర్లు,పాలక



మండలి సభ్యులు కుమ్మరి కనకయ్య, అనంతరాములు, ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆసీస్‌పై భారత్ అలా గెలుస్తుందనుకోలేదు: ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్



బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి టెస్టులోనే భారత్ 295 పరుగుల భారీ తేడాతో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. ఆసీస్ మాజీలే కాకుండా.. ప్రపంచ క్రికెట్ అభిమానులు షాక్‌కు గురయ్యారు. సొంతగడ్డపై కివీస్ చేతిలో సిరీస్ వైట్‌వాష్‌కు గురైన టీమ్ఇండియా నుంచి ఎవరూ ఇలాంటి విజయం ఊహించలేదు. పెర్త్ వేదికగా ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టులో తొలుత బ్యాటింగ్ తీసుకోవడంపైనా ఆశ్చర్యం వ్యక్తమైంది. కానీ, అదే భారత్ విజయానికి కారణమని.. సారథిగా వ్యవహరించిన బుమ్రాపై ప్రశంసల వర్షం కురిసింది. ఈ క్రమంలో ఆసీస్‌పై టీమ్ఇండియా ఇంతటి భారీ స్థాయిలో గెలుస్తుందని అనుకోలేదని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్ వ్యాఖ్యానించాడు. ''నేను ఆశ్చర్యపోయా. ఆసీస్‌ను చావుదెబ్బ కొట్టి విజయం సాధిస్తుందని అస్సలు నమ్మలేదు. అక్కడ ఆడటం విదేశీ జట్లకు చాలా కష్టం. వాకా మైదానం కాకపోయినా.. అలాంటిదే అయిన కొత్త స్టేడియంలోనూ భారత్ ఆధిపత్యం ప్రదర్శించింది. టాస్ ఓడి బ్యాటింగ్ తీసుకోవడం ఒక ఎత్తు.. తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే ఆలౌటైనా.. ఏమాత్రం తడబాటుకు గురికాకుండా ఆసీస్‌కు సవాల్ విసిరింది. కొత్త బంతితో బుమ్రా ప్రత్యర్థి బ్యాటర్లను కకావికలం చేశాడు. జట్టులోని ప్రతి ఒక్కరి సహకారం బాగుంది. అశ్విన్, రవీంద్ర జడేజా లేకుండానే బరిలోకి దిగడం సాహసోపేత నిర్ణయమే'' అని కుక్ తెలిపాడు.

**భారత జట్టును చూస్తే భయమేస్తోంది: ఫిన్**

''భారత జట్టును చూస్తుంటే అద్భుతమనిపిస్తోంది. జైస్వాల్ భారీ శతకం కొట్టాడు. ఇక్కడంతా జస్‌ప్రీత్ బుమ్రానే స్పెషల్. నిజాయతీగా చెప్పాలంటే బుమ్రా బౌలింగ్‌ను చూడాలనిపిస్తూనే ఉంటుంది. అతడు వికెట్లనే లక్ష్యంగా చేసుకుని బంతులను సంధిస్తాడు. స్మిత్, లబుషేన్ ఇలానే వికెట్లను సమర్పించారు. పేస్‌కు అతడి నైపుణ్యం మిక్స్ చేసి బౌలింగ్ చేస్తాడు. ఆఫ్‌సైడ్ దిశగా వేసే బంతులు స్వింగ్ అయి దూసుకొస్తాయి'' అని స్టీఫెన్ ఫిన్ వ్యాఖ్యానించాడు.



## స్మృతీ మంధానతో రిలేషన్.. తొలిసారి స్పందించిన బాయ్ ఫ్రెండ్..

మహిళా క్రికెటర్ స్మృతీ మంధానకు ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. ఆమె ఆటతో పాటు ఆమెను కూడా ఎంతోమంది అభిమానిస్తుంటారు. జులైలో స్మృతీ 27వ పుట్టినరోజు సందర్భంగా తన బాయ్‌ఫ్రెండ్‌ను పరిచయం చేశారు. వారి రిలేషన్‌కు ఐదేళ్లు పూర్తైందంటూ బాయ్ ఫ్రెండ్ పలాష్ ముచ్చల్‌తో కలిసి ఉన్న ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేశారు. తాజాగా పలాష్ తొలిసారి వారి రిలేషన్ గురించి మాట్లాడారు.

వీరిద్దరూ బహిరంగంగా ఒకరి గురించి ఒకరు ఇప్పటివరకు ఎక్కడా మాట్లాడలేదు. మొదటిసారి స్మృతీని ఉద్దేశించి పలాష్ ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. వారి రిలేషన్‌ను ఇప్పటివరకు బహిర్గతం చేయకపోవడానికి గల కారణాన్ని వివరించారు. 'నాకు బిడియం ఎక్కువ. ఈవెంట్లలో, పార్టీల్లో ఫొటోలు దిగే సమయంలోనూ చాలా సిగ్గుపడతాను. స్మృతీ బాయ్‌ఫ్రెండ్‌ని అయినందుకు నేనెంతో గర్వపడుతున్నా. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలు గోప్యంగా ఉంచడానికి ఇష్టపడతాను. అందుకే ఇన్ని రోజులు దీని గురించి మాట్లాడలేదు. మహిళల ప్రీమియర్ లీగ్ (WPL) సమయంలో నేను ఆమెతో మైదానంలో ఉన్నప్పుడు కెమెరాను చూడలేదు. ఒకవేళ కెమెరా మమ్మల్ని చిత్రీకరిస్తుందని చూసి ఉంటే వెంటనే నేను అక్కడినుంచి వెళ్లిపోయేవాడిని. కానీ, ఇప్పుడు మా బంధం గురించి అందరికీ తెలిసిపోయింది. నేను ఏ కార్యక్రమాలకు వెళ్లినా ప్రజలంతా ఆర్‌సీబీ, ఆర్‌సీబీ అని కేరింతలు కొడుతున్నారు' అని చెప్పారు . మ్యూజిక్ కంపోజర్‌గా పలాష్ అందరికీ సుపరిచితమే. పేద పిల్లలకు నిధులు కేటాయించడం కోసం భారత్‌తో పాటు విదేశాల్లోనూ పలు స్టేజ్‌షోలు నిర్వహించారు.ఈ ఏడాది మే నెలలో పలాష్ పుట్టిన రోజు సందర్భంగా స్మృతీ మంధాన అతడితో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అతడి చేతిపై SM18 అనే టాటూ చూసి వీరిద్దరూ ప్రేమలో ఉన్నారనే వార్తలు మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్ది రోజులకే స్మృతి వీరి రిలేషన్‌ను బయటపెట్టింది.

## 'పృథ్వీకి మూడేళ్ల క్రితమే కాంబ్లీ గురించి చెప్పా': మాజీ క్రికెటర్



ఐపీఎల్ 2025 మెగా వేలంలో భారత యువ ఆటగాడు పృథ్వీ షాను తీసుకొనేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. గతేడాది వరకు దిల్లీకి ఆడిన పృథ్వీ మెరుగైన ప్రదర్శన చేయడంలో దారుణంగా విఫలమయ్యాడు. కనీస ధర రూ.75 లక్షలకు తీసుకొనేందుకు ఎవరూ రాకపోవడం గమనార్హం. అతడు దిల్లీకి ఆడిన సమయంలో దగ్గరగా గమనించిన మాజీ క్రికెటర్ ప్రవీణ్ ఆమ్రే ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు.క్రికెటర్‌గా చిన్న వయసులో వచ్చిన కీర్తి ప్రతిష్ఠలను పృథ్వీ హ్యాండిల్ చేయలేకపోయుండొచ్చని అభిప్రాయపడ్డాడు. ''మూడు సంవత్సరాల క్రితం వినోద్ కాంబ్లీ గురించి చెప్పాను. కాంబ్లీ పతనాన్ని నేను దగ్గరి నుంచి చూశాను. ఈ తరానికి కొన్ని విషయాలు నేర్పించడం అంత ఈజీ కాదు. పృథ్వీ 23ఏళ్లకే రూ.3440కోట్లు సంపాదించి ఉండాలి. ఓ ఐఐఎం గ్రాడ్యుయేట్ కూడా అంత సంపాదిస్తారా? చిన్న వయసులో అంత సంపాదించినప్పుడు దృష్టి మరలుతుంది. అందుకే క్రికెట్‌కు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు మంచి మిత్రులు, డబ్బును ఎలా మేనేజ్ చేయాలో తెలుసుకోవడం ముఖ్యం. అతడి జీవితం భారత క్రికెట్‌లో ఒక కేస్ స్టడీ. అతడికి జరిగింది ఇంకెవరికీ జరగకూడదు. ప్రతిభ ఒక్కటే ఉన్నతస్థాయికి తీసుకెళ్లదు. క్రమశిక్షణ, సంకల్పం, అంకితభావం చాలా ముఖ్యం. దిల్లీ జట్టు కొనుగోలు చేసినప్పుడు అతడు భారత జట్టు అండర్ 19 జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. అతడి ప్రతిభను సమర్థించిన జట్టు దిల్లీ. ఆరేళ్ల పాటు అతడికి మద్దతు ఇచ్చింది. కానీ అతడి క్రమశిక్షణారాహిత్యమే దెబ్బతీసింది. దిల్లీ జట్టు అతడిని వదులుకోవడం శిక్ష కాదు. అతడు సరైన మార్గంలో రావాలని మేం కోరుకున్నాం. అతను ఈ వేలంలో ఎదుర్కొన్న పరిస్థితిని సానుకూలంగా తీసుకుంటాడని ఆశిస్తున్నా. అతనికి ఇంకా వయస్సు ఉంది'' అని ఆమ్రే ఆశాభావం వ్యక్తం చేశాడు. పృథ్వీ ప్రతిభ ఎలాంటిదో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. సెహ్వాగ్ తరహాలో కాలు కదపకుండా అద్భుత టైమింగ్‌తో బంతిని బౌండరీకి పంపగల ప్రత్యేక నైపుణ్యం అతడి సొంతం. మైదానం నలుమూలలా షాట్లు ఆడగల షా.. ఓసారి కుదురుకున్నాడంటే బౌలర్లకు చుక్కలే. తన నాయకత్వంలో భారత జట్టు అండర్19 ప్రపంచకప్ గెలిచింది. 18 ఏళ్లకే అతను భారత టెస్టు జట్టులో అరంగేట్రం చేశాడు. కానీ టీనేజీలోనే వచ్చిన పేరు ప్రఖ్యాతులు, డబ్బు అతణ్ని దెబ్బతీశాయి. ఐపీఎల్‌లోనూ దిల్లీ జట్టులో వచ్చిన బోలెడు అవకాశాలను అతను ఉపయోగంచుకోలేకపోయాడు. దీంతో ఈసారి వేలంలో ఎవ్వరూ అతణ్ని కొనలేదు.



## ఆ సీజన్‌కు అతడే ఆర్సీబీ కెప్టెన్.. ఏబీ డివిలియర్స్ క్లారిటీ!

ఐపీఎల్ మెగా వేలంతో జట్లన్నీ తమ అస్త్రాలను సిద్ధం చేసుకున్నాయి. వచ్చే ఏడాది మార్చి నుంచి మే వరకు ఐపీఎల్ 2025 సీజన్ జరగనుంది. అయితే, కొన్ని జట్లకు కెప్టెన్సీ సమస్య ఉంది. అందులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. ఫ్యాన్‌బేస్ పరంగా భారీ ఆదరణ కలిగిన ఆర్సీబీని గత ఏడాది వరకు ఫాఫ్ డుప్లెసిస్ నడిపించాడు. అతడిని రిటైన్ చేసుకోకపోవడంతోపాటు మెగా వేలంలోను బెంగళూరు తీసుకోలేదు. సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ (Virat Kohli) మరోసారి ఆ జట్టు బాధ్యతలను చేపట్టాలని అభిమానుల నుంచి డిమాండ్లూ వస్తున్నాయి. అతడు మాత్రం ఇంకా ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఈక్రమంలో ఆర్సీబీ మాజీ ఆటగాడు, విరాట్ కోహ్లీకి ఆప్తుడు ఏబీ డివిలియర్స్ కూడా ఆ జట్టు ఫ్రాంచైజీ కెప్టెన్సీపై స్పందించాడు. విరాట్ కోహ్లీనే జట్టు పగ్గాలను తీసుకుంటాడని వ్యాఖ్యానించాడు. ''విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, ఇప్పుడున్న స్క్వాడ్‌లో విరాట్ మాత్రమే కెప్టెన్‌గా చేయగల సత్తా ఉన్న క్రికెటర్. ఐపీఎల్ మెగా వేలంలో ఆర్సీబీ మంచి జట్టునే తీసుకుంది. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ ఉన్నారు. లుంగి ఎంగిడి మంచి బౌలరే. స్లో బంతులతో ప్రత్యర్థిని కట్టడి చేయగలడు. ఇప్పుడు మంచి ఫామ్‌తో పాటు ఫిట్‌గా ఉన్నాడు. కానీ, స్పిన్ విభాగంలోనే ఆర్సీబీ కాస్త వెనకబడినట్లు అనిపించింది. రవిచంద్రన్ అశ్విన్‌ను మిస్ అయ్యాం. సీఎస్కే అతడిని తీసుకుంది. అయితే, మళ్లీ యెల్లో జెర్సీలో అశ్విన్‌ను చూడబోతుండటం ఆనందంగానూ ఉంది. అయినప్పటికీ ఆర్సీబీ స్క్వాడ్ బ్యాలెన్స్‌డ్‌గానే ఉంది. మ్యాచ్ విన్నింగ్ స్పిన్నర్ లేని లోటును అధిగమిస్తుందని భావిస్తున్నా. చిన్నస్వామి స్టేడియంలో రాణించేందుకు ప్రతి ఆటగాడూ శ్రమించాలి'' అని ఏబీడీ తెలిపాడు.

## ఆ విషయంలో అశ్విన్ జడేజా బాధపడ్డారా? అభిషేక్ నాయర్ ఏమన్నాడంటే?



బోర్డర్ గావస్కర్ ట్రోఫీని టీమ్ఇండియా అద్భుతంగా ప్రారంభించింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులోనే ఆసీస్‌ను 295 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌కు వ్యక్తిగత కారణాల వల్ల రోహిత్‌శర్మ దూరం కాగా.. వేలికి గాయమైన గిల్ ఆడలేదు. జస్‌ప్రీత్ బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించాడు. యశస్వి, విరాట్ సెంచరీలతో కదం తొక్కారు. బుమ్రా తన పేస్‌తో ఆసీస్‌ను బెంబేలెత్తించాడు. అయితే, సీనియర్ క్రికెటర్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌ను పక్కనపెట్టి యువ ఆటగాడు వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఇవ్వడం గమనార్హం. మరి రెండో టెస్టులోనైనా ఆడిస్తారా? లేదా? అనేది తెలియాలంటే మరో వారం రోజులు ఆగాల్సిందే. సీనియర్లైన తమను పక్కనపెట్టడంపై వారిద్దరూ తీవ్ర అసహనంతో ఉన్నారనే వార్తలు వచ్చాయి. దీనిపై భారత సహాయక కోచ్ అభిషేక్ నాయర్ (Abhishek Nayar) స్పందించాడు. ప్రైమ్‌మినిస్టర్స్ XIతో వార్మప్ మ్యాచ్ కోసం భారత ఆటగాళ్లు సాధన చేస్తున్నారు. ఈక్రమంలో అతడు కీలక విషయాలను వెల్లడించాడు. ''పరిస్థితిని అర్థం చేసుకోని సీనియర్లు ఉంటేనే సమస్య. కానీ, జడేజాఅశ్విన్ వంటి ప్లేయర్లతో ఆ ఇబ్బందేమీ ఉండదు. ఇంకా ఈజీ అవుతుందని భావిస్తా. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఏం నమ్ముతాడో.. దానినే జట్టంతా పాటిస్తుంది. యువ క్రికెటర్లకు అండగా నిలిచేందుకు జడేజా, అశ్విన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. జట్టు సంప్రదాయం కూడా అలాగే ఉంటుంది. కేవలం విజయంపైనే దృష్టిపెట్టాలనేది మేనేజ్‌మెంట్ అభిమతం'' అని నాయర్ తెలిపాడు.

**శుభ్‌మన్ గిల్ రాకపై..**


వేలికి గాయం కావడంతో మొదటి టెస్టులో గిల్ ఆడని సంగతి తెలిసిందే. కనీసం రెండు వారాలు విశ్రాంతి అవసరమని వైద్యులు అప్పుడు తెలిపారు. అయితే, అతడు నెట్స్‌లో సాధన చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ప్రైమ్‌మినిస్టర్స్ XI జట్టుతో వార్మప్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. వీటిపైనా అభిషేక్ నాయర్ స్పందిస్తూ.. ''ఇప్పుడు నెట్స్‌లోనూ గిల్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే, మా ఫిజియో ప్రతి విషయాన్ని అంచనా వేస్తున్నారు. అతడి పరిస్థితిపై నాకు పూర్తిగా అవగాహన లేదు. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మాత్రం చాలా సౌకర్యంగా ఉంటున్నాడు. ఇండోర్‌లో సాధన చేస్తున్నాడు. అయితే, రేపటికి సిద్ధమవుతాడా? లేదా? అనేది ఇప్పుడే చెప్పలేం'' అని నాయర్ వ్యాఖ్యానించాడు.



## అప్పటివరకూ కలిసి ఆడాడు.. ఒక్కసారిగా మైదానంలో కుప్పకూలిన క్రికెటర్

గుండెపోటు ఎప్పుడు వస్తుందో? తెలియని పరిస్థితి. యువకులనూ వదలడం లేదు. ఆరోగ్యంగా ఉన్నారనుకున్న ప్లేయర్లూ దీనిబారిన పడుతున్నారు. తాజాగా పుణె వేదికగా ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఓ క్రికెటర్ మైదానంలోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. అప్పటివరకూ తమతో ఆడుతున్న ఆటగాడు నిర్జీవంగా మారడంతో సహచరులంతా బాధలో మునిగిపోయారు. 35 ఏళ్ల ఇమ్రాన్ పటేల్ ఓపెనర్‌గా క్రీజ్‌లోకి వచ్చాడు. కాసేపటికే ఎడమవైపు ఛాతీలో నొప్పిగా ఉందంటూ సహచరులకు చెప్పాడు. ఆన్ ఫీల్డ్ అంపైర్లతో చర్చించిన అనంతరం అతడు డగౌట్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. కొద్దిదూరం వెళ్లగానే కుప్పకూలాడు. దీంతో ఒక్కసారిగా ఆటగాళ్లు, ప్రేక్షకులు హడలెత్తిపోయారు. ఆ మ్యాచ్ లైవ్‌స్ట్రీమింగ్ జరుగుతుండటంతో వీడియోలు బయటకు వచ్చేశాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించినా ఫలితం మాత్రం లేదు. అప్పటికే ప్రాణాలు విడిచినట్లు వైద్యులు ప్రకటించారు. తోటి క్రికెటర్ మృతి చెందడంపై సహచరులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. ఫిజికల్‌గా ఫిట్‌గా ఉండే ఇమ్రాన్‌కు ఇలా జరుగుతుందని అస్సలు ఊహించలేదని వాపోయారు. ఆల్‌రౌండర్ అయిన ఇమ్రాన్ పటేల్ ప్రతి మ్యాచ్‌లోనూ చాలా యాక్టివ్‌గా ఉంటాడని పేర్కొన్నారు. ఇప్పుడు గుండెపోటుతో మృతిచెందడం షాక్‌కు గురిచేసిందని పేర్కొన్నారు. ''ఇమ్రాన్ మెడికల్ కండీషన్ బాగానే ఉంది. గతంలో ఎప్పుడూ ఇలా ఇబ్బంది పడలేదు. ఆటపై ప్రేమ కలిగిన ఇలాంటి క్రికెటర్‌ను కోల్పోవడం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేసే అంశం'' అని సహచరులు తెలిపారు. ఇమ్రాన్ పటేల్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. కొడుకు వయసు కేవలం నాలుగు నెలలు మాత్రమే. క్రికెట్ ఆడటంతోపాటు రియల్ ఎస్టేట్, జ్యూస్‌షాప్ కూడా నిర్వహిస్తున్నాడు. పుణెలోనే ఇదే ఏడాది సెప్టెంబర్‌లో హబీబ్ షేక్ అనే క్రికెటర్ కూడా క్రికెట్ ఆడుతూ ప్రాణాలు వదిలాడు. అయితే, అతడికి అప్పటికే డయాబెటిక్ సమస్య ఉంది. కానీ, ఇమ్రాన్ పటేల్‌కు మాత్రం అనారోగ్య సమస్యలేమీ లేకపోవడం గమనార్హం.

## ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్.. గుకేశ్ లిరెన్ గేమ్ డ్రా



ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత ఆటగాడు గుకేశ్, చైనాకు చెందిన డింగ్ లిరెన్ మధ్య శుక్రవారం జరిగిన గేమ్ డ్రాగా ముగిసింది. దీంతో 14 రౌండ్ల గేమ్‌లో ప్రస్తుతం ఈ ఇద్దరు ఆటగాళ్లు చెరో రెండు పాయింట్లతో సమంగా నిలిచారు. వీరి మధ్య శనివారం ఐదో గేమ్ జరగనుంది. తొలి గేమ్‌లో ఓటమి పాలైన గుకేశ్.. రెండో గేమ్‌ను డ్రాగా ముగించాడు. రెండు రౌండ్లు ముగిసే సరికి 0.51.5తో వెనుకబడ్డాడు. బుధవారం మూడో గేమ్‌లో అమోఘమైన ఆధిపత్యం సాధించాడు. 14 రౌండ్లలో ఎవరైతే ముందుగా 7.5 పాయింట్లు సాధిస్తారో వారు విజేతగా నిలుస్తారు.

## విరాట్ కోహ్లీ నుంచి నేర్చుకోండి..: ఆసీస్ ద్వయానికి పాంటింగ్ సూచన



ఆత్మవిశ్వాసంతో ఆడితే పరుగులు సాధించవచ్చని భారత బ్యాటర్ విరాట్ కోహ్లీ నిరూపించాడని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ వ్యాఖ్యానించాడు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో (AUS vs IND) జరిగిన తొలి టెస్టులో విరాట్ సెంచరీ కొట్టిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ఆసీస్ బ్యాటర్లు లబుషేన్, స్టీవ్ స్మిత్ మాత్రం తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. పెర్త్ పిచ్‌పై పేసర్లను అడ్డుకోవడంలో విరాట్‌ను చూసి వీరిద్దరూ నేర్చుకోవాలని రికీ పాంటింగ్ సూచించాడు. అడిలైడ్ వేదికగా రెండో టెస్టు డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుందని.. ఆసీస్ తుది జట్టులో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని పాంటింగ్ అభిప్రాయపడ్డాడు.''విరాట్ కోహ్లీ) తన గేమ్‌పై నమ్మకంతో ఉన్నాడు. ఆసీస్‌తో తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఫుట్‌వర్క్‌పై తీవ్రంగా శ్రమించాడు. తొలి ఇన్నింగ్స్‌తో పోలిస్తే విభిన్నంగా ఆడాడు. అందుకే, అతడిని చూసి స్మిత్, లబుషేన్ నేర్చుకోవాలని చెబుతా. కివీస్‌తో సిరీస్‌లో పెద్దగా పరుగులు చేయని కోహ్లీ.. ఇక్కడికి మాత్రం ఆత్మవిశ్వాసంతో వచ్చాడు. ప్రత్యర్థి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలో అతడికి తెలుసు. తన బలాలపై దృష్టిపెట్టాడు. ఆసీస్ బ్యాటర్లు కూడా అదే మార్గంలో పయనించాలి. లేకపోతే సిరీస్‌లో మరింత వెనుకబడే అవకాశం లేకపోలేదు'' అని పాంటింగ్ తెలిపాడు.

**యువ ఓపెనర్‌కు మళ్లీ అవకాశం**

భారత్‌తో తొలి టెస్టుతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ మెక్‌స్వీనే దారుణంగా విఫలమయ్యాడు. దీంతో రెండో టెస్టుకు అతడిని పక్కన పెట్టాలనే డిమాండ్లూ వచ్చాయి. కానీ, రికీ పాంటింగ్ మాత్రం అతడికి మద్దతుగా నిలిచాడు. తాను ప్రకటించిన ఫైనల్ XIలో మెక్‌స్వీనేకి అవకాశం ఇచ్చాడు. తొలి టెస్టులోనే ఆడిన జట్టునే కొనసాగిస్తానని వెల్లడించాడు. ఆసీస్ తుది జట్టు: ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనే, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీ, పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లైయన్, జోష్ హేజిల్‌వుడ్

# డార్క్ చాక్లెట్ తో ఇన్ని లాభాలా?





చాక్లెట్స్ అంటే ఇష్టముండని వారు ఎవరుంటారు చెప్పండి.. అయితే పిల్లలు ఎక్కువగా చాక్లెట్స్ తింటుంటే వాళ్లను వారిస్తుంటాము. కానీ ఈ చాక్లెట్స్ లో కూడా ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు దాగి ఉన్నాయని ఆహారనిపుణులు చెబుతున్నారు. అసలు డార్క్ చాక్లెట్స్ లో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.. నిజానికి చాక్లెట్స్ అతిగా తీసుకుంటే అనర్థదాయకమే. అయితే మితంగా తీసుకోవడం ద్వారా కొన్ని రకాల ఆరోగ్యప్రయోజనాలు పొందవచ్చు. డార్క్ చాక్లెట్స్ లో ట్రీట్ యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యం మీద సానుకూల ప్రభావం చూపిస్తాయి. కాబట్టి., అప్పుడప్పుడు ఒక చిన్న డార్క్ చాక్లెట్ ముక్క చప్పరించండి.

**యాంటీఆక్సిడెంట్ రిచ్:**

డార్క్ చాక్లెట్ ప్రధాన ఆరోగ్య ప్రయోజనాల్లో ఒకటి దాని అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్.

యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. డార్క్ చాక్లెట్లో ముఖ్యంగా ఫ్లేవనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది ఒక రకమైన యాంటీఆక్సిడెంట్. ఇది వాపును తగ్గించడం, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉందని తేలింది.

**గుండె ఆరోగ్యం:**

డార్క్ చాక్లెట్ ను మితంగా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని అనేక అధ్యయనాలు చూపించాయి. డార్క్ చాక్లెట్ లోని ఫ్లేవనాయిడ్లు రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి, రక్తపోటును తగ్గించడానికి అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. డార్క్ చాక్లెట్ హెచ్ డీఎల్ (మంచి) కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుందని, ఎల్ డీఎల్ (చెడు) కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుందని కూడా తేలింది. ఇది గుండె ఆరోగ్యానికి మరింత సహాయపడుతుంది.

**మెదడు పనితీరు**


డార్క్ చాక్లెట్ కూడా మెరుగైన మెదడు పనితీరుతో ముడిపడి ఉంది. డార్క్ చాక్లెట్లోని ఫ్లేవనాయిడ్లు మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచడానికి సహాయపడతాయి. ఇది అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వంటి న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. డార్క్ చాక్లెట్ మానసిక స్థితిని మెరుగుపరచడానికి, ఒత్తిడి స్థాయిలను తగ్గించడానికి కూడా చూపబడింది.

**బరువు నిర్వహణ**

ప్రజాదరణ పొందిన నమ్మకానికి విరుద్ధంగా డార్క్ చాక్లెట్ వాస్తవానికి బరువు నిర్వహణకు ఉపయోగకరమైన సాధనం. డార్క్ చాక్లెట్లోని ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని పూర్తిగా, సంతృప్తిగా ఉంచడానికి సహాయపడుతుంది. అనారోగ్యకరమైన స్నాక్స్ కోసం కోరికలను తగ్గిస్తుంది. అదనంగా, డార్క్ చాక్లెట్ జీవక్రియను పెంచుతుందని, రోజంతా ఎక్కువ కేలరీలు బర్న్ చేయడానికి మీకు సహాయపడుతుందని తేలింది.







# ఈ టిప్స్ పాటించి..
## భార్యాభర్తలు అన్యోన్యంగా ఉండండి ..!

ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితం.. భయంకరమైన పని ఒత్తిడి.. ఇంట్లోనే అనేక సమస్యలు.. ఆర్థిక ఇబ్బందులు తదితర కారణాలతో భార్యాభర్తల మధ్య సంబంధాలు బలహీనపడుతున్నాయి. ప్రేమ వివాహాలు, పెద్దలు కుదిర్చిన వివాహాలు ఏ బంధమైనా సరే కొన్ని రోజులకే పెటాకులు అవుతోంది. విడాకుల శాతం ఏటికేడు పెరుగుతోంది. దంపతుల మధ్య అన్యోన్యత, నమ్మకం లేకపోవడం వల్లే ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుస్తోంది. మరి భార్యభర్తల మధ్య మంచి అనుబంధం ఉండాలంటే ఏం చేయాలి? ఎటువంటి టిప్స్ పాటించాలి. ఈ కథనంలో తెలుసుకుందాం..

**అర్థం చేసుకోవాలి..!**

భార్యభర్తల మధ్య అనుబంధం పెరగాలంటే ఇద్దరూ ఒకరినొకరు సంపూర్ణంగా అర్థం చేసుకోవాలి. భార్య లేదా భర్త ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఒకరికొకరు అండగా నిలబడాలి. ధైర్యం చెప్పాలి. అప్పుడే ఇద్దరి మధ్య బంధం పెరుగుతుంది. ఇక అప్పటి నుంచి ఆ దంపతుల జీవితం ఊహించనంతగా మారిపోతుంది. భర్త పని మీద ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు.. ఎంత ఆనందంగా పంపుతామో.. ఇంటికి తిరిగి చేరుకునే సమయంలోనూ అదే చిరునవ్వుతో ఆహ్వానించాలి. భర్తను ప్రేమగా ఆహ్వానించి, అతనికి ఒక ముద్దు పెట్టి.. కాస్త టీ ఇచ్చి రిలాక్స్ చేస్తే సరిపోతుంది. అప్పుడు భర్త తన భార్యపై ఎంతో ప్రేమ కురిపిస్తాడు. భార్యే తన ప్రపంచంగా బతికేస్తాడు భర్త. ఇక భర్త బాగోగులను మొత్తం భార్యనే చూసుకోవాలి. తన భర్త అవసరాలను ఇతరులకు అప్పగించకూడదు. భార్యనే సేవలు చేస్తే.. అప్పుడు భర్తకు భార్య విలువ తెలుస్తుంది. భార్య సేవలు ప్రేమతో కూడిన బాధ్యత అవుతుంది. కాబట్టి ఒకరికొకరు సేవలు చేసుకోవడంలో తప్పు లేదు.

**సీక్రెట్స్ ఇతరులతో షేర్ చేసుకోకండి..**

భార్యాభర్తలు ఏకాంతంగా ఉన్నప్పుడు అనేక విషయాలు డిస్కస్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఆ సమయంలో మాట్లాడుకున్న మాటలు మూడో వ్యక్తికి చెప్పొద్దు. అలా చేశారంటే ఒకరిమీద ఒకరికి నమ్మకం పోతుంది. జీవిత భాగస్వామి హితులు, స్నేహితులు ఎవరో తెలుసుకుని వారు ఇంటికి వచ్చినప్పుడు సాదరంగా ఆహ్వానించాలి. అదే శత్రువులైతే వారిని కనీసం ఇంట్లో అడుగుపెట్టనీయకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి.తన ఆలోచనలో తనని ఉండనివ్వాలి కానీ భర్తను అదుపుచేయాలి అనుకోరాదు. ప్రేమ, బాధ్యతతో భాగస్వామిని అదుపు చేయాలి కానీ అందం, ఆకర్షణ, అజమాయిషీతో అదుపుచేసినా దానివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కాబట్టి అందం అనే పొగరు ఉండకూడదు. మంచి మనసుతో భర్తను గెలవాలి.



# సీతాఫలం.. పోషకాలు ఘనం

ఇప్పుడు మార్కెట్ లో ఎక్కడ చూసినా సీతాఫలం పండ్లు కనిపిస్తున్నాయి. హైవేల మీద రోడ్ల పక్కన బుట్టలు బుట్టలు ఈ పండ్లు దర్శనమిస్తున్నాయి. ఈ సీతాఫలం పండ్లల్లో అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని.. వీటిలో పోషకాలు కూడా చాలా ఎక్కువని ఆహార నిపుణులు చెబుతున్నారు. సహజంగా ప్రతి ఏడాది సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య కాలంలో ఈ పండ్లు అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లల్లో విటమిన్‌సీ, యాంటి ఆక్సిడెంట్లు ఉంటాయి.

**చర్మ సౌందర్యానికి..**

సీతాఫలం పండ్లతో చర్మం నునుపుగా యవ్వనంగా ఉంటుంది. చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి. బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి. ఇందులో ఉండే విటమిన్ బి 6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది. ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి.

**బొద్దింకలు, బల్లులను తరిమికొట్టొచ్చు.. !**

సీతాఫలం గింజలను పొడిచేసి, చీమలు, బొద్దింకలు, బల్లులు, దోమల నివారణకు ఉపయోగిస్తారు. ఇక కంటి, గుండె ఆరోగ్యానికి కూడా సీతాఫలం ఎంతో మేలు చేకూరుస్తుంది.



## కంటిచూపును మెరుగుపరుస్తాయి

కంటి చూపు మెరుగుపడటంతో పాటు, గుండె, మెదడును ఆరోగ్యంగా ఉంచేందుకు దోహదపడుతుంది. సీతాఫలంలో సూక్ష్మపోషకాలు పుష్కలంగా లభించడంతో.. చర్మం మృదువుగా ఉండేలా చేస్తుంది. మన రక్తంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. రక్తహీనత ఉన్నవారు ,గర్భధారణ సమయంలో హిమోగ్లోబిన్ లోపం ఉన్న మహిళలు ఈ పండును తినవచ్చు.

## జీర్ణ సంబంధిత వ్యాధులకు సంజీవని

సీతాఫలంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఔషధంగా ఉంటుంది. కాకపోతే, ఇది అధిక కేలరీలను కలిగి ఉంటుంది కనుక మోతాదుకి మించి సీతాఫలాలు తీసుకోకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకంతో సమస్యతో బాధపడేవారు కూడా సీతాఫలం తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి నుంచి బయటపడొచ్చు.







# సినీ నటి సమంతకు పితృవియోగం

సినీ నటి సమంత కుటుంబంలో విషాదం నెలకొంది. ఆమె తండ్రి జోసెఫ్ ప్రభు శుక్రవారం కన్నుమూశారు. తండ్రి మరణంతో ఆమె తీవ్ర విచారంలో మునిగిపోయారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. హృదయం ముక్కలైన ఎమోజీని షేర్ చేస్తూ "నాన్నా.. మళ్లీ మనం కలిసేంత వరకూ.." అని పేర్కొన్నారు. దీనిని చూసిన పలువురు నెటిజన్లు ఆమెకు ధైర్యం చెబుతున్నారు.సమంత జీవితంలో ఆమె తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారు. చిన్నతనంలో తండ్రి అన్న మాటలు తన ఆత్మ విశ్వాసంపై ఎంతో ప్రభావం చూపించాయని గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. "చిన్నతనంలో నేను గుర్తింపు కోసం ఎక్కువగా పోరాటం చేస్తుండేదాన్ని. నేను ఏమీ తెలియని అమాయకురాలినని నా తండ్రి భావించేవారు. నన్నొక చిన్నపిల్లలా చూసేవారు. మా నాన్న ఒక్కరే కాదు. భారతదేశంలో ఉన్న తల్లిదండ్రులందరూ తమ పిల్లలను అలాగే చూస్తారు. ఆయన మాటలు నాపై ఎంతో ప్రభావం చూపించాయి. తొలి సినిమా అవకాశం వచ్చినప్పుడు నేను చేయలేననుకున్నా. సినిమా విడుదలయ్యాక వచ్చిన ప్రశంసలను కూడా అంగీకరించడానికి చాలా సమయం పట్టింది. ఆత్మస్థైర్యం పెంచుకున్నా. నటిగా రాణించిన తర్వాత నా తల్లిదండ్రులు నన్ను చూసి ఎంతో గర్వపడ్డారు. నా వర్క్ విషయంలో సంతృప్తి చెందారు" అని సమంత అన్నారు.

# జాతీయ అవార్డు వస్తుందనుకుంటున్నా: రష్మిక



అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం 'పుష్ప'. ఇప్పటికే విడుదలైన పార్ట్ 1 (పుష్ప ది రైజ్) ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు రాబట్టడమే కాకుండా ఎన్నో అవార్డులు తెచ్చిపెట్టింది. ముఖ్యంగా, అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. ఇప్పుడీ చిత్రానికి కొనసాగింపుగా సిద్ధమవుతోన్న చిత్రం 'పుష్ప ది రూల్'. ఈ చిత్రానికి గాను ఉత్తమ నటిగా తనకు జాతీయ అవార్డు వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు నటి రష్మిక.గోవా వేదికగా జరిగిన 'ఇఫ్ఫీ' ముగింపు వేడుకల్లో గురువారం రష్మిక సందడి చేశారు. 'పుష్ప ది రూల్' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాతతో కలిసి ఆమె ఇందులో పాల్గొన్నారు. అక్కడి మీడియాతో సినిమా విశేషాలు పంచుకున్నారు. "పుష్ప రాజ్ (అల్లు అర్జున్) సినిమా ఫైనల్ వర్క్‌లో బిజీగా ఉన్నారు. అందుకే ఆయన ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. మా చిత్రాన్ని ప్రమోట్ చేయడానికి ఇక్కడికి వచ్చా" అని తెలిపారు. "గతంలో అల్లు అర్జున్‌కు జాతీయఅవార్డు వచ్చింది. ఈసారి మీకు వస్తుందనుకుంటున్నారా?" అని విలేకరి ప్రశ్నించగా.. "వస్తుందనుకుంటున్నా" అని నవ్వులు పూయించారు. ఇదే కార్యక్రమంలో ఆమె 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి' పాటకు స్టేజ్‌పై స్టెప్పులేశారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. "ఇది యాక్షన్ సినిమా అని అందరూ అనుకుంటున్నారు. కానీ ఇదొక ఎమోషనల్ రైడ్‌లా ఉండనుంది. ఇందులో ఫ్యామిలీ స్టోరీ ఉంటుంది. అదే సినిమాలో కీలకమైన అంశం" అని ఆమె చెప్పారు.ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో 'పుష్ప' రూపుదిద్దుకుంది. దీనిని రెండు భాగాలుగా సిద్ధం చేసిన విషయం తెలిసిందే. 2021లో 'పుష్ప ది రైజ్'గా పార్ట్1 విడుదల చేశారు. పుష్పరాజ్.. ఒక సాధారణ కూలీ నుంచి ఎర్రచందనం సిండికేట్‌కు నాయకుడిగా ఎలా మారాడో చూపించారు. దీనికి కొనసాగింపుగా సిద్ధమైన 'పుష్ప ది రూల్' డిసెంబర్ 5న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. తన భార్య (శ్రీవల్లి) మాట కోసం పుష్పరాజ్ ఏం చేశాడు? ఇంటర్నేషనల్ మార్కెట్‌లోకి అతడు ఎలా అడుగుపెట్టాడు? భన్వర్‌సింగ్ శెకావత్ (ఫహద్ ఫాజిల్) నుంచి అతడికి ఎదురైన సవాళ్లు ఏంటి? అనే ఆసక్తికర అంశాలతో ఇది ఉండనుందని తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్స్‌గా వర్క్ చేస్తున్నారు.

# మునుపెన్నడూ చూడని రోల్‌లో నటించా: తమన్నా



తమన్నా కథానాయికగా నటించిన రీసెంట్ మూవీ 'సికందర్ కా ముఖద్దర్'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా శుక్రవారం ఈ చిత్రం స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకేతరహా పాత్రలు చేయడం తనకు నచ్చదని.. విభిన్నమైన పాత్రలతో తరచూ ప్రేక్షకులను అలరించాలనుకుంటున్నానని అన్నారు. "సినిమాల్లోకి రావాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. అనుకోకుండా ఇండస్ట్రీలోకి వచ్చా. దాదాపు 15 ఏళ్ల నుంచి నటిగా కొనసాగుతున్నా. గొప్ప వ్యక్తులతో కలిసి నటించా. ప్రతి సినిమా, నటీనటుల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నా. కెరీర్ ఆరంభంలోనే తెలుగు, తమిళంలో కమర్షియల్ విజయాలు అందుకున్నాను. అయినప్పటికీ నటిగా ఏదో చేయాలనే తపన మాత్రం తగ్గలేదు. విభిన్నమైనవి, నన్ను సవాలు చేసే పాత్రలు చేయాలనిపించింది. కమర్షియల్‌గా సక్సెస్ అందుకున్న తర్వాత ప్రయోగాలు చేయడం అనవసరం అని అందరూ భావిస్తుంటారు. కాకపోతే నేను అలా అనుకోలేదు. ఆ క్రమంలోనే బాహుబలిలో యాక్ట్ చేశా. ఎన్నో ప్రశంసలు అందుకున్నా. అందులో యాక్ట్ చేసిన నటీనటులకు అది టర్నింగ్ పాయింట్. ఆ తర్వాత కూడా విభిన్నమైన పాత్రలు పోషిస్తూ.. కెరీర్‌లో ముందుకుసాగుతున్నా" అని తెలిపారు. 'సికందర్ కా ముఖద్దర్'తో నటిగా కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నానని ఆమె తెలిపారు. ఇందులో తన పాత్ర మునుపెన్నడూ చూడనివిధంగా ఉంటుందన్నారు. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా 'సికందర్ కా ముఖద్దర్' తెరకెక్కింది. తమన్నా ఇందులో వజ్రాల దొంగతనం కేసులో అనుమానితురాలిగా నటించారు. ఈ కేసు వల్ల ఆమె ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు? చివరికి నిర్దోషిగా బయటపడ్డారా? లేదా? అనే ఆసక్తికర అంశంతో ఇది రూపుదిద్దుకుంది. జిమ్మీ షెర్గిల్, అవినాశ్ తివారీ కీలక పాత్రలు పోషించారు. నీరజ్ పాండే దర్శకత్వంలో ఇది తెరకెక్కింది.



# గుర్తు పెట్టుకో.. వడ్డీతో సహా తిరిగి వస్తుంది: వివాదం వేళ నయనతార పోస్ట్ వైరల్

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీ విషయంలో నటి నయనతార , నటుడు ధనుష్ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా కోలీవుడ్‌లో ఇది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో నయన్ తాజాగా షేర్ చేసిన ఓ సందేశం ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. కర్మ సిద్ధాంతాన్ని ఉద్దేశించి ఆమె ఈ పోస్ట్ పెట్టారు. "అబద్ధాలతో పక్క వారి జీవితాన్ని నాశనం చేస్తే.. దానిని మీరొక అప్పుగా భావించండి. ఏదో ఒకరోజు మీకు వడ్డీతో సహా తిరిగి వస్తుందని గుర్తుపెట్టుకోండి" అనేది దీని సారాంశం. అయితే ఆమె ఉన్నట్టుండి ఈ పోస్ట్ ఎందుకు పెట్టారో తెలియరాలేదు.

**ఇంతకీ ఏం జరిగిందంటే:**

నయనతార జీవితాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కిన డాక్యుమెంటరీ ఫిల్మ్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్'. విఘ్నేశ్ శివన్‌తో ఆమె ప్రేమకథను ఇందులో చూపించారు. వీరిద్దరూ కలిసి వర్క్ చేసిన తొలి చిత్రం 'నానుమ్ రౌడీ దాన్' వీడియోలు, పాటలను డాక్యుమెంటరీ కోసం ఉపయోగించుకోవాలని ఈ జంట భావించింది. అందుకు చిత్ర నిర్మాత అయిన ధనుష్ నుంచి పర్మిషన్ లభించలేదు. ట్రైలర్‌లో చూపించిన మూడు సెకన్ల క్లిప్‌నకు పరిహారంగా రూ.10 కోట్లు డిమాండ్ చేస్తూ ధనుష్ లీగల్ నోటీసులు పంపించారు. దీనిపై నయన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తీరును తప్పుబడుతూ మూడు పేజీల బహిరంగ లేఖ విడుదల చేశారు. వివాదానికి కారణమైన సన్నివేశాలను మాత్రం డాక్యుమెంటరీలో అలాగే ఉంచారు. ఈ క్రమంలోనే ధనుష్ ఇటీవల మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. నయన్ విఘ్నేశ్ దంపతులపై దావా వేశారు. ఈ నేపథ్యంలోనే నయనతార పరోక్షంగా ధనుష్ గురించి పోస్ట్ పెట్టారని పలువురు భావిస్తున్నారు. మరోవైపు, ధనుష్ వేసిన దావా గురించి నయనతార తరఫు న్యాయవాది మాట్లాడారు. 'డాక్యుమెంటరీలో ఉపయోగించిన విజువల్స్ సినిమాలోవి కావు. అవి బీటీఎస్‌కు సంబంధించినవి. వ్యక్తిగత లైబ్రరీలో భాగం. కాబట్టి అది ఉల్లంఘన కిందకు రాదు' అని అన్నారు.

printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)